భారతదేశం - భౌతిక అమరిక

- **ఉపఖండం:** ఖండనికున్న అన్ని విశిష్ట లక్షణాలు కలిగి ఉండి, పరిమాణంలో ఖండానికన్నా చిన్నదిగా ఉండేదే ఉపఖండం.
- **మెక్‌మోహన్ రేఖ:** ఈశాన్య భాగంలో భారత్, చైనాలను విభజించే సరిహద్దు రేఖ
- **పాక్ జలసంధి:** భారత్, శ్రీలంక దేశాలను విడదీస్తున్న జలసంధి పాక్‌జలసంధి.
- **భారతదేశపు ప్రామాణిక రేఖాంశం:** 82 1/2° తూర్పు రేఖాంశం భారతదేశపు ప్రామాణిక రేఖాంశం.
- సరిహద్దు దేశాలు, భారత దేశంతో ఉమ్మడి సరిహద్దు ఉన్న పొరుగు దేశాలు
  1) పాకిస్థాన్ 2) అఫ్ఘనిస్తాన్ 3) చైనా 4) నేపాల్ 5) భూటాన్
  6) మయన్మార్ 7) బంగ్లాదేశ్
- **పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలు:**
  1) గుజరాత్ 2) రాజస్థాన్ 3) పంజాబ్ 4) జమ్ముకాశ్మీర్
- **చైనాతో సరిహదు ఉన్న రాష్ట్రాలు**
  1) జమ్ము కాశ్మీర్ 2) హిమాచల్ ప్రదేశ్ 3) ఉత్తరాఖండ్
  4) సిక్కిం 5) అరుణాచల్ ప్రదేశ్
- **నేపాల్‌తో సరిహదు ఉన్న రాష్ట్రాలు**
  1) ఉత్తరాఖండ్ 2) సిక్కిం 3) పశ్చిమబెంగాల్ 4) బీహార్
- **భూటాన్‌తో సరిహద్దు ఉన్న రాష్ట్రాలు**
  1) సిక్కిం 2) పశ్చిమబెంగాల్ 3) అసోం 4) అరుణాచల్ ప్రదేశ్
- **బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఉన్న రాష్ట్రాలు:**
  1) పశ్చిమబెంగాల్ 2) అసోం 3) మేఘాలయ 4) త్రిపుర 5) మిజోరాం

1. ప్రాచీన కాలంలో గ్రీకులు మన దేశంలో నివసించే ప్రజలను **''ఇండోయి''**లుగా పిలిచేవారు.
2. గ్రీకులు సింధునదిని **'ఇండస్'గా** పిలువగా, ఆంగ్లేయులు **'ఇండస్'ను 'ఇండియా'గా** వ్యవహరించారు.
3. భారతదేశానికి 15,200 Km పొడవైన భూ భాగపు సరిహద్దు కలదు. భారతదేశం పొడవు 3200 km, వెడల్పు సుమారు 3000 km, భారతదేశానికి 6100 km పొడవైన తీరరేఖ ఉంది. ఆంధ్రప్రదేశ్‌కి 972 km తీరరేఖ ఉంది.
4. 82 1/2° తూర్పు రేఖాంశాన్ని మన దేశ ప్రామాణిక నిర్ణయరేఖగా వ్యవహరిస్తాం. భారత ప్రామాణిక కాలం, గ్రీవిచ్ కాలం కంటే 5 1/2 గం॥ ముందుంటుంది.

5. భారతదేశ మొత్తం విస్తీర్ణం సుమారు 3.28 మిలియన్ చ.కి.మీ. విస్తీర్ణంలో అతిపెద్ద రాష్ట్రం రాజస్థాన్, చిన్న రాష్ట్రం 'గోవా'. ప్రస్తుతం మన దేశంలో 28 రాష్ట్రాలు 07 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. విస్తీర్ణంలో అతిపెద్ద కేంద్ర పాలితప్రాంతం అండమాన్ నికోబార్ దీవులు. అతిచిన్నది లక్ష దీవులు.
6. భారత్, చైనా మధ్య ఉన్న సరిహద్దు రేఖ 'మెక్ మోహన్ రేఖ'.
7. సముద్ర జలాల్లో మనకు అతి సమీపంలో ఉన్న దేశం 'శ్రీలంక'. శ్రీలంకను పాక్ జలసంధి, మన్నార్ సింధు శాఖలు మన దేశం నుంచి వేరుచేస్తున్నాయి.
8. మనదేశంలో తొలి సుర్యోదయం అరుణాచల్‌ప్రదేశ్‌లో అవుతుంది. సుర్యోదయం అలస్యంగా అయ్యే రాష్ట్రం గుజరాత్.
9. తమిళనాడుకు మూడు సముద్రాల కలయిక గల తీరరేఖ ఉంది.

1. భారతేదేశం ఒక ఉపఖండం ఎట్లో వివరించండి. (4 మార్కులు)

భారతదేశం ఒక ఉపఖండం

కారణాలు

ఎ) **విస్తీర్ణం** : సువిశాల భూభాగం భారతదేశానికి ఉంది. భారతదేశం సుమారు 3.28 మి।। చ।। కి.మీ విస్తీర్ణం కలిగి ఉంది.

బి) **శీతోష్ణస్థితి:** దక్షిణంలో ఆయన రేఖ ఉత్తరంలో ఉపఆయన రేఖా శీతోష్ణస్థితులు భారతదేశంలో ఉన్నాయి.

సి) **జనాభా:** ప్రపంచంలో చైనా తరువాత భారతదేశం జనాభాలో రెండవస్థానం ఆక్రమించింది.

డి) **భిన్నమతాలు:** భారత దేశంలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, సిక్కులు ఉన్నారు.

ఇ) **భాషలు:** భారతదేశంలో పలు భాషలు మాట్లాడేవారున్నారు. హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ, తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం, పంజాబీ, బెంగాలీ, మరాఠీ, కొంకణి, ఒరియా మొ।।నవి.

ఎఫ్) **భిన్న ఆచార వ్యవహారాలు:** భారతదేశంలో భిన్న ఆచార వ్యవహారాలు ఉన్నాయి. భిన్న సంస్కృతులున్నాయి. ఆర్య, ద్రవిడ సంస్కృతులు విశిష్టమైనవి.

జి) **వివిధ మృత్తికలు, పంటలు:** ఒండ్రు, నల్ల, ఎర్ర, లాటరైట్ మృత్తికలు భారతదేశంలో కలవు. వివిధ రకాల పంటలు పండుతాయి.

మొత్తం మీద భారతదేశం ఓ విశిష్టమైన భౌగోళిక స్వరూపం ఉన్న దేశం. అందువల్ల దీనిని ఉపఖండంగా పేర్కొనవచ్చు.

2. **భారతదేశంలో దీవుల సముదాయాలు, వాటి ఉద్భవం, విస్తరణ పేర్కొనండి? (4 మార్కులు)**

- కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్, నికోబార్ దీవులు విస్తీర్ణంలో అతిపెద్దది, లక్ష దీవులు చిన్నది.
- మన దేశంలో మొత్తం 247 దీవులున్నాయి.

అండమాన్, నికోబార్ దీవులు:

- ఈ దీవులు బంగాళాఖాతంలో 10ని – 14ని ఉత్తర అక్షాంశాల మధ్య ఉన్నాయి.
- అగ్నిపర్వత ఉద్భూత టెర్షియరీ మహాయుగానికి చెందిన శిలలతో ఏర్పడ్డాయి.
- వీటి విస్తీర్ణం 8249 చ.కి.మీ.
- భూమధ్య రేఖకు అతిచేరువలో ఉన్నది 'గ్రేట్ నికోబార్ దీవి'

లక్ష దీవులు:

- ఈ దీవులు అరేబియా సముద్రంలో 8ని – 11ని ఉత్తర అక్షాంశాల మధ్య ఉన్నాయి.
- ఇవి పగడపు దీవులు
- వీటి విస్తీర్ణం 32 చ.కి.మీ
- అ దీవుల్లో పెద్దది 'మినికామ్' దీవి
- శిలా ఉపరితలం ఉండే 'పాయిన్ దీవి' భారత్, శ్రీలంకల మధ్య ఉంది.

1. **భారత దేశానికి ఆ పేరు ఎలా వచ్చింది? (2 మార్కులు)**

   పూర్వం ఈ దేశాన్ని పాలించిన భరతుని పేరు మీదుగా దీనికి ''భారత దేశం'' అని పేరు వచ్చింది.

2. **భారతదేశ సరిహద్దు దేశాలు ఏవి?**

   పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, చైనా, నేపాల్, భూటాన్, మయన్మార్ బంగ్లాదేశ్‌లు.

3. **భారత సరిహద్దు ప్రాంతాలలో చిట్ట చివరి ప్రాంతాలు ఏవి? (2 మార్కులు)**

   భారతదేశానికి ఉత్తరాన హిమాలయ పర్వతాలు, దక్షిణనాన కన్యాకుమారి అగ్రం, పశ్చిమాన చిత్తడి నేలలు ఉండే రాణ్ ఆఫ్ కచ్, తూర్పున అరుణాచల్ ప్రదేశ్‌లు ఉన్నాయి.

4. **భారతదేశంలో కోస్తా ప్రాంతం ఉండే రాష్ట్రాలు ఏవి? (2 మార్కులు)**

   గుజరాత్, మహారాష్ట్ర, గోవా కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్

5. **భారత్, చైనాలను విభజించే సరిహద్దు రేఖ ఏది? (1 మార్క్)**

   మెక్ మోహన్ రేఖ

6. **భారతదేశ ఉనికి తెల్పండి?**

   భారతదేశం ఉత్తరార్ధ గోళంలో 8° 4' – 37°.6'..... ఉత్తర అక్షాంశాలకు. 68°.7' – 97°.25' తూర్పు రేఖాంశాల మధ్యన ఉంది.

ఖాళీలను పూరించండి

1. భూమధ్య రేఖకు అతి సమీపంలో ఉన్న భారతదేశపు దీవి .....
2. సుర్యోదయం ముందుగా అయ్యే రాష్ట్రం .....
3. భారతదేశాన్ని, శ్రీలంకను వేరుచేసేది.....
4. విస్తీర్ణంలో అతిచిన్న రాష్ట్రం .....
5. మూడు సముద్రాల కలయిక గల తీర రేఖను కలిగి ఉన్న రాష్ట్రం .....
6. భారత దేశంతో అతి పొడవైన సరిహద్దు రేఖ ఉన్న దేశం.....
7. భారత కాలమానం గ్రీనిచ్ కాలమానం కంటే ..... గం॥ ముందు.
8. డెహ్రాడూన్ ..... రాష్ట్ర రాజధాని.
9. రాయపూర్ ..... రాష్ట్ర రాజధాని.
10. లక్ష దీవుల ముఖ్య పట్టణం .....
11. ఆంధ్రప్రదేశ్ ..... కి.మీ పొడవైన తీరరేఖను కలిగి ఉంది.
12. భారత్, శ్రీలంకల మధ్య ఉన్న శిలా ఉపరితలం గల దీవి.....
13. భారత దేశపు భూ విస్తీర్ణం ..... మిలియన్ చ.కి.మీ.
14. భారతదేశ తీరరేఖ సుమారు ..... కి.మీ .
15. నేపాల్ దేశ రాజధాని .....

జవాబులు

1. గ్రేట్ నికోబార్ 2. అరుణాచల్‌ప్రదేశ్ 3. పాక్ జలసంధి 4. 5. తమిళనాడు
6. చైనా 7. 51/2 8. ఉత్తరాంచల్ 9. చత్తీస్‌ఘర్ 10. కవరత్తి
11. 972 12. పాంబన్ దీవి 13. 3.28 మి.చ.కి.మీ 14. 6100 15. ఖాట్మండు

బహుళైచ్ఛిక ప్రశ్నలు:

1. **గ్రీనిచ్ కాలానికి, భారతప్రామాణిక కాలానికి తేడా**

   ఎ) 4 గం॥ బి) 61/2 గం॥ సి 51/2 గం॥ డి) 21/2 గం॥

2. **మెక్‌మోహన్ రేఖ ఏ దేశాలు సరిహద్దున కలదు**

   ఎ) చైనా – భారత్ బి) చైనా – పాకిస్థాన్ సి) భారత్– పాకిస్థాన్ డి) భారత్ – బంగ్లాదేశ్

3. **ఆంధ్రప్రదేశ్ తీరరేఖ పొడవు**

   ఎ) 810 కి.మీ బి) 895 కి.మీ సి) 972 కి.మీ డి) 900 కి.మీ

4. **మూడు సముద్రాల కలయిక గల రాష్ట్రం**

   ఎ) A.P బి) M.P సి) తమిళనాడు డి) కేరళ

5. **నాగాలాండ్ రాజధాని**

ఎ) దిస్పూర్ బి) కర్ణాటక సి) షిల్లాంగ్ డి) కోహిమా

6. **భోపాల్ దేని రాజధాని**

ఎ) అస్సాం బి) మధ్యప్రదేశ్ సి) రాజస్థాన్ డి) కేరళ

7. **విస్తీర్ణంలో అతిచిన్న రాష్ట్రం**

ఎ) గోవా బి) రాజస్థాన్ సి) కేరళ డి) హర్యానా

8. **దేశంలో మొదట సూర్యోదయం అయ్యే రాష్ట్రం**

ఎ) అరుణాచల్ ప్రదేశ్ బి) ఉత్తరప్రదేశ్ సి) గుజరాత్ డి) ఢిల్లీ

9. **భూమధ్య రేఖకు అతి దగ్గరగా ఉన్న భారతదేశపు దీవి**

ఎ) నికోబార్ బి) అండమాన్ సి) లక్షదీవులు డి) గ్రేట్ నికోబార్

10. **భారత దేశాన్ని, శ్రీలంకను వేరు చేస్తున్నది**

ఎ) మెక్ మోహన్ బి) పాక్ జలసంధి సి) LOC డి) కన్యాకుమారి.

జవాబులు

1. సి 2. ఎ 3. సి 4. సి 5. డి 6.బి 7.ఎ 8. ఎ 9.డి 10.బి

జతపరచండి.

గ్రూపు – ఎ

1.	భారతదేశంలో పశ్చిమ భాగాన ఉన్న ఉప్పునీటితో కూడిన చిత్తడి నేలలు	( )	ఎ. మల్దీవులు
2.	భారతదేశపు దక్షిణ కొన	( )	బి. ఉత్తరార్ధగోళం
3.	లక్ష దీవులకు సమీపంలోని దేశం	( )	సి. రాణా ఆఫ్ కచ్
4.	భారతదేశ ఉనికి	( )	డి. టిబెట్
5.	ప్రపంచపు పై కప్పు	( )	ఇ. కన్యాకుమారి
			ఎఫ్.నేపాల్
			జి. భూటాన్

జవాబులు

1. సి 2. ఇ 3. ఎ 4. బి 5. డి

గ్రూపు – బి


1.	విస్తీర్ణంలో పెద్దది	( )	ఎ. మాల్దీవులు

2.	సముద్ర జలాల సమీప దేశం	( )	బి. నేపాల్
3.	పొడవైన తీరరేఖ కలిగి ఉన్న కోస్తా ప్రాంత రాష్ట్రం	( )	సి. రాజస్థాన్
4.	హిమాలయ పర్వతరాజ్యం	( )	డి. అరుణాచల్ ప్రదేశ్
5.	తొందరగా సూర్యోదయం జరిగే రాష్ట్రం	( )	ఇ. ఆంధ్ర ప్రదేశ్
			ఎఫ్. గుజరాత్
			జి. శ్రీలంక

జవాబులు

1. సి 2. జి 3. ఎఫ్ 4. బి 5. డి

భారతదేశ రాజకీయ మాన చిత్రాన్ని గీసి, అందులో రాష్ట్రాల్ని, రాజధానుల్ని గుర్తించండి.


కేంద్ర పాలిత ప్రాంతాలు
అండమాన్, నికోబార్ దీవులు
చండీఘర్ఃఃః